# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 15 సెప్టెంబరు, 2025 | పేజీలు :06


## మిసెస్ చికాగో యూనివర్స్ 2026గా సౌమ్య బొజ్జా



**ప్రజాపక్షం/ధర్మపురి :** అమెరికాలోని చికాగోలో స్థిరపడిన ధర్మపురి వాసి సౌమ్య బొజ్జా న్యూజెర్సీలో జరిగిన ప్రతిష్ఠాత్మక అందాల పోటీలో మిసెస్ చికాగో యూనివర్స్ 2026 కిరీటాన్ని సొంతం చేసుకుంది. ఈ నెల 12న రాయల్ ఆల్బర్ట్స్ ప్యాలెస్‌లో జరిగిన విశ్వసుందరీ అందాల పోటీలో టైటిల్ గెలుచుకుని మిసెస్ చికాగోగా నిలిచింది. సౌమ్య అమెరికాలోని ఓ బహుళ జాతి సంస్థలో వెబ్ డిజైనర్‌గా పని చేస్తుండగా ఆమె భర్త వాసు బొజ్జా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఇంతకు ముందు ఇదే సంవత్సరం మే 4న జరిగిన మిసెస్ భారత్ ఇల్లినాయిస్ 2025 అందాల పోటీల విజేతగా నిలవడం ద్వారా సౌమ్య మరో ఘనతను సాధించింది. చిన్న నాటి నుండి సౌమ్యకు డాన్స్, కొరియోగ్రఫీ పట్ల ఉన్న మక్కువను గమనించి ఆమె తల్లిదండ్రులు గాయత్రి బ్యాంక్ మేనేజర్ వొజ్జల మోహన్ సావిత్రి దంపతులు ఆమెను ప్రోత్సాహించి ముందుకు నడిపించారు. సౌమ్య బొజ్జ విజయం పట్ల ధర్మపురి పట్టణంలోని బంధువులు, సన్నిహితులు ఆమెకు అభినందనల సందేశాలు పంపుతున్నారు.

## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా
# రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగులు





**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది. వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

**మార్గం.. సుగమం..**

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు వి.టి.డి.ఏ. వైస్ చైర్మన్ & కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గార్ల ప్రత్యేక చొరవ తో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

**ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు**

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కల్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ, కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేదుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.

**ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..**

రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకేసారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

**కొత్త నిర్మాణాలకు ..**

వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద 150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, 3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

**భీమేశ్వర ఆలయంలో పనులు..**

శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కల్యాణ మండపం, హోమం, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.

# భార్యను హత్య చేసిన భర్త



**ప్రజాపక్షం/రామగిరి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల వకీల్ పల్లె ప్లాట్స్ లో ఆదివారం పట్టపగలే భార్యను దారుణంగా భర్త చంపిన ఘటన స్థానికులను కలిచివేసింది. స్థానికుల కథనం ప్రకారం పూసల రమాదేవి ( 36) సంవత్సరాల మహిళను ఆమె భర్త కృపాకర్ దారుణంగా కత్తితో హత్య చేసి పారిపోయాడు. కుటుంబ కలహలతోనే మృతురాలు రమాదేవి పై భర్త కృపాకర్ దాడి చేసి అక్కడికక్కడే చంపివేశాడు. ఈ ఘటన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఏసీపిళ మదత రమేష్ గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాదరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దీంతో పోలీసులు కృపాకర్ కోసం ఆరా తీస్తున్నారు. కుటుంబ కలహలతోనే హత్య కు ప్రధాన కారణమని ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ఈ దారుణ ఘటనతో పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రమాదపు అంచున ప్రయాణం
# జంకుతున్న వాహనదారులు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల కరీంనగర్ జిల్లాల రాకపోకలకు ముఖ్యమైన రహదారి కాని ప్రమాదపు అంచున ప్రయాణంలా మారింది. జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ టీఆర్ నగర్ మధ్య ఎస్ఆర్ఎస్‌పి కాలువ బ్రిడ్జికి ఇరువైపుల, బ్రిడ్జి రోడ్డు పై గుంతలు ప్రమాకరంగా ఉన్నాయని భయాంతో ప్రయాణం సాగిస్తున్నామని వాహనదారులు వాపోతున్నారు. దీనికి తోడు వర్షం కురిసిన తర్వాత రోడ్డు మరి అధ్వానంగా మారుతుందని బ్రిడ్జి పై పెద్ద పెద్ద గుంతలు పడడంతో వాహనాలు అదుపుతప్పి కాలువలో పడే ప్రమాదం ఉందని రోడ్డు మధ్య గుంతలో కర్రకు గుడ్డను కట్టి పాత మని స్థానికులు తెలిపారు. నిత్యం వేలల్లో వాహనాలు రాకపోకలు జరుగుతాయి. భారీ నుంచి అతి భారీ వాహనాలు ఈ రోడ్డు పై ప్రయాణం కొనసాగిస్తాయి. ఎస్.ఆర్.ఎస్.పి కాలువ పై ప్రయాణం ఆదమరిస్తూ అంతే సంగతి అన్నట్టుగా ఉందని రాత్రి వేళలో ఈ బ్రిడ్జి పై ప్రయాణం ప్రాణసంకటంలా ఉందని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అని ప్రజలు, వాహనదారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బ్రిడ్జికి ఇరువైపుల, బ్రిడ్జి రోడ్డు పై గుంతల సమస్యను పరిష్కరించాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.





# కరాటేలో రెండు రజత పతకాలు సాధించి మోడల్ పాఠశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/ముత్తారం :** కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన దక్షిణ భారత ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ – ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ముత్తారం (మంథని)లోని టీజీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటుకొని రెండు రజత పతకాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ ఛాంపియన్‌షిప్‌లో దక్షిణ భారత రాష్ట్రాల నుండి వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కఠినమైన పోటీలో 7 వ తరగతి విద్యార్థిని అండర్ 12 కేటగిరీ లో కే. సహస్ర, అండర్ 14 కేటగిరీ లో 9 వ తరగతి విద్యార్థిని బి. సహస్ర తమ పట్టుదల, క్రీడా స్ఫూర్తి, నైపుణ్యంతో రాణించి రెండు రజత పతకాలు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా.సంతోష్ కుమార్ కేసరి మాట్లాడుతూ విద్యార్థినులు సాధించిన ఈ విజయాలు పాఠశాల కే కాకుండా ముత్తారం మండలానికి గర్వకారణం. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థినుల శ్రమ వల్లే ఈ ఫలితం సాధ్యమైంది. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించాలని మా ఆశయం అన్నారు.ఈ విజయానికి శివాని మాస్టర్ పిల్లలను ప్రతి రోజు ట్రైన్ చేశారు. మా స్కూల్ పిల్లలకు సమ్మయ్య మాస్టర్, ఇ. శ్రీనివాస్



మాస్టర్ ప్రోత్సహించారు. ముత్తారం మండల విద్యాధికారి హరి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ సహస్రలకు శుభాకాంక్షలు తెలిపారు.

## 17న ప్రతి బూత్‌లో జాతీయ జెండా ఎగరాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సేవాపక్షం మండల కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జెండా ఎగురవేయాలన్నారు. ప్రధాని మోదీ పుట్టిన రోజు మొదలుకొని అక్టోబర్ గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవాపక్షం రాంబాబు, శ్రీనివాస్, లింగారెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్, విజయ్ బాబు, గోపాల్, పాపిరెడ్డి, పవన్‌రెడ్డి, ఇంగ్లె రమేష్, సమ్మయ్య, సంజీవ్, జలపతి, సమ్మయ్య, రమేష్, మాదాసు మొగిలి, రామ్, శివ, బి.గణేష్ తదితరులున్నారు.

## డిసిబి బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ పట్ల అవగాహన

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని డిసిబి బ్యాంకు కొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సమ్మెట సురేష్ మాట్లాడుతూ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ పట్ల, గోల్డ్ లోన్స్, సేవింగ్ అకౌంట్స్, ఇతర బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహమ్మద్ నభి, శ్రీలత, మహేష్, ప్రవీణ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మోహన్ రావు, బుర్ర విఠల్ తదితరులున్నారు.

## విశ్రాంత ఉద్యోగుల మండల అధ్యక్షుడిగా మోహన్‌రావు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తూముల మోహన్ రావు, బుర్ర విఠల్ రావు, దేవుని సాంబయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా కలకొండ శ్రీధర్‌రావు, గౌరవ అధ్యక్షుడిగా దేవ రామనాదంతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిపై కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ఆదివారం ట్రాక్టర్‌తో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న సిరిసిల్ల అజయ్ మానేరు వాగు ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నార. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి చెప్పారు. అక్రమ రవాణా చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పవర్‌లూమ్ కార్మికులకు వర్కర్స్ టు ఓనర్ పథకం అమలు చేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** పవర్‌లూమ్ కార్మికులకు వర్కర్స్ టు ఓనర్ పథకం అమలు చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా 11వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మూసం రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని పవర్ లూమ్ ఓనర్ పథకం అమలు చేయాలని పైరవీలకు తావు లేకుండా త్రిఫ్ట్ ఫండ్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని, సంక్షేమ పథకాల అమలులో మొండి చేయి చూపుతున్నానయిన ఆవేదన వ్యక్తం చేశారు. పవర్‌లూమ్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ పథకం అమలు చేయాలని, వర్కర్స్ నుంచి ఓనర్ అర్హత పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మారంపల్లి నాగభూషణం, ఉపాధ్యక్షులుగా గుడికందుల సత్యం, శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పునూటి శ్రీనివాస్, కోశాధికారిగా దూడం గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులుగా వడ్నాల వెంకటేశం, దూస నరసింగం, చిట్యాల సత్యనారాయణ, గుండేటి మల్లేశం, శ్రీనివాస్‌తో పాటు 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ తెలిపారు.

## జెడ్పిటిసి రేసులో లక్‌పతి రెడ్డి



**ప్రజాపక్షం/మల్లాపూర్ః** కష్ట కాలంలో పార్టీ వెన్నంటి ఉండి పని చేసిన ప్రతి కార్యకర్తకు పదవులు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో మల్లాపూర్ జెడ్పిటిసి రేసులో సిరిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం లక్‌పతి రెడ్డి ఉన్నారు. పార్టీలో సుపరిచితుడుగా పేరొంది కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆశీస్సులతో పార్టీలో చురుకుగా పని చేస్తూ ముందున్న లక్‌పతి రెడ్డి తన తండ్రి జలపతి రెడ్డి కాలం నుండి ఇప్పటి వరకు పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యక్రమంలో తన వంతుపాత్ర పోషిస్తూ పార్టీ కార్యకర్తల మన్ననలను పొందుతున్నాడు. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే జెడ్పిటిసి గా పోటీ చేసి మండల ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న లక్‌పతి రెడ్డికి పార్టీలోని ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ, బీసి కుల సంఘాల నాయకులు కూడా సంపూర్ణంగా మద్దతు తెలుపుతుండడంతో మండల జెడ్పిటిసి రేసులో లక్‌పతి రెడ్డి దూసుకెళ్తున్నారు. తన తండ్రి హాయాం నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పని చేస్తున్నందున అధిష్టానం ఆదేశాలతో టికెట్ తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల విషయంలో పూర్తిగా విఫలమైన అధికార కాంగ్రెస్



**ప్రజాపక్షం/ముత్తారం :** రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అధికార కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నా గాని ఈ ప్రభుత్వానికి కాస్తయిన రైతుల మీద అవగాహన లేదు ముందు చూపు లేక ఈరోజు రైతులను రోడ్డుమీదికి తీసుకువచ్చిన అధికార కాంగ్రెస్ పార్టీగత పది సంవత్సరాల మా బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో రైతులను రైతాంగాన్ని సబండవర్గాలకు ఎలాంటి అవకతవకలు రాకుండా ముందుచూపుతో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ అమూల్యమైన అనుభవంతోటి రైతులను కంటికి రెప్పల కాపాడుకున్న ఘనత మా బిఆర్ఎస్ పార్టీ దేనిని కొనియాడారు. రైతుల విషయానికి వస్తే 24 గంటల కరెంటు గానీ రైతు బంధువు గాని రైతు బీమా గాని రైతులకు ఎరువుల విషయములో ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందుచూపుతో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేసి చూపించిన విజన్ ఉన్న నాయకుడు మా కేసీఆర్ అని ఈరోజు గర్వంగా చెప్పుకోవడం జరుగుతుంది.ఇక విషయానికి వస్తే అధికారంలోకి రావడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి మాయ మాటలతో నిత్యం ప్రజలను మోసం చేస్తున్నారని అధికార కాంగ్రెస్ పార్టీపై ముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.

## ట్రినిటీలో ఫ్రెషర్స్ డే హంగామా

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చినవారవుతారని తెలిపారు. కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కాళేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాళేశ్వరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సిద్ది సరిత మోక్షగుండం విశ్వేరయ్య చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో గర్రెపల్లి రాణి, రాచమల్ల గాయత్రి, రాగి వందన, బుర్ల రాధ, బొడ్ల రజిని, కస్తూరి భారతి, స్వాతి, రజిని లక్ష్మి, మెతుకు మంజుల, మునిపల్లి ఫణిత, కొండ రాధిక, కొండూరి రాధిక, చింతల లావణ్య, కంది జ్యోతి, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలో గల రంగినేని గార్డెన్స్ ప్రాంగణంలో ఎస్‌విజేసి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంచిర్యాల అదనపు కలెక్టర్ గూడూరి శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందని అన్నారు. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించిన అందరినీ అలరించారు. మొదటి సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి జ్ఞాపికలతో సత్కరించారు. కళాశాల కరెస్పాండెంట్ వి.మహేందర్ రెడ్డి, బాలుర క్యాంపెస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, ఎస్‌విజెసి బాలికల క్యాంపెస్ ప్రిన్సిపాల్ కె.రాంరెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, అధ్యాపకులున్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు సెయింట్ పాల్స్ విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలకు సెయింట్ పాల్స్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని తెలిపారు. చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్‌లు విద్యార్థుల కృషి, క్రీడా నైపుణ్యం పట్ల విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హిందీ దివస్ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందీ జాతీయ బాషగా అన్ని బాషల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తుందని, విద్యార్థులు దాన్ని గౌరవించి ఆచరణలో పెట్టాలన్నారు. చైర్మన్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మాతృబాషతో పాటు హిందీ నేర్చుకోవడం ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. బాషా ఐక్యత దేశ అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/కొత్తపల్లిః** కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 88 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ఆర్.వెంకటయ్య, తిరుపతి రావు, హన్మంతరావు, పర్శరాములు, రామరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి విద్యార్థులను పలకరిస్తూ 38 సంవత్సరాల తరువాత కలవడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అప్పటి పాఠశాల విద్యార్థులు పిల్లి మహేష్, పెద్ది రమేష్, వరగంధి రవి, బోనాల తిరుమల్, శ్రీనివాస్, ఆరిఫ్, రాజు, శంకర్, పర్శరాములు, గాజుల తిరుపతి, రామకృష్ణ తదితరులున్నారు.

# మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోండ్ర వెంకన్న గౌడ్

**ప్రజాపక్షం/రామగిరి :** గౌడ జన హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ మాజీ సర్పంచ్ కోండ్ర వెంకన్న గౌడ్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ జాతీయ జెండ్రల్ సెక్రటరీ రాగుల సిద్ది రాములు గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు.



ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కొరకు రాష్ట్ర జాతీయ నాయకులతో కలిసి పోరాటం చేస్తానని అదేవిదంగా ప్రమాద వసత్తు తాటి చెట్టు పై నుండి పడి చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేసియా గాయల పాలైన వారికీ 5 లక్షల రూపాయలు అందించాలని తాటి చెట్లు ఎక్కే ప్రతీ గీత కార్మికునికి ద్విచక్ర వాహనాలు అందించాలని రాష్ట ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తన పై నమ్మకంతో మూడవసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అమరవేణి నర్సగౌడ్, రాగుల సిద్ది రాములు గౌడ్, మరియు రాష్ట్ర జిల్లా నాయకులకు వెంకన్న గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలో పలు బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయంతో పాటు, బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు.కమాన్పూర్ మండలం స్థానిక గ్రామ పంచాయతీలోని ఇస్లాం నగర్ కు చెందిన ఖాదీర్‌సాదేఖ కుమారుడి వైద్య ఖ టర్చుల నిమిత్తం 3564/ రూపాయలు, అలాగే ఎస్సీకాలనీ కి చెందిన ఆరెల్లి వెంకటేష్ అనారోగ్యం టతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు 25కేజీల బియ్యంమరియు గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్‌కి చెందిన కుంభం కనకయ్య కాలు ఇన్ఫెక్షన్ కారణంగా కాలు తీసేయ్యడంతో ఇంటివద్దే ఉంటున్న ఇతనికి 25కేజీల బియ్యం, రాజేంద్రనగర్ కు చెందిన ఉప్పరి శ్రీనివాసు అనారోగ్యం తో బాధపడుతుండగా ఇతనికి 25కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అరవింద్, చంద్రశేఖర్, తిరుపతి ,ప్రసాద్, అంజి, రమేష్‌తో పాటు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధ్యక్షులు మహేష్ ధ్వజం

**ప్రజాపక్షం/జగిత్యాలః** గ్రూప్ 1పరీక్ష నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ ఆరోపించారు. ఆదివారం మహేష్ బుగ్గారంలో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్1నోటిఫికేషన్ పైన అప్పట్లో రేవంత్ రెడ్డి చిక్కడ్‌పల్లి లైబ్రరీలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 29 జీవో రద్దు చేస్తామని విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏమైందన్నారు. అట్టి జీవోను రద్దు చేయకుండా నిర్వహించి ఓసీకు 50శాతం మేలు చేశారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ కోఠిలోని ఉమెన్స్ కాలేజ్‌లో ప్రిలిమ్స్‌కు మాత్రం సెంటర్‌కు అందరికి అవకాశం ఇచ్చి మెయిన్స్ పరీక్షకు అబ్బాయిలు కేటాయించకుండా కేవలం అమ్మాలకు మాత్రమే కేటాయించి వారి నుండి కోట్లలో రూపాయలు దండుకొని ఈ ఒక్క సెంటర్ నుండే 62 మంది అమ్మాయిలు మెయిన్స్‌కు అర్హత సాధించడంలో అంతర్యామేమిటని ప్రశ్నించారు. దీంతో విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ధర్నాకు దిగే పరిస్థితి నెలకొందన్నారు. కోర్ట్‌ను ఆశ్రయించడంతో గ్రూప్ 1 రద్దు చేసి మళ్లి నిర్వహించే పరిస్థితి నెలకొందని ధ్వజమెత్తారు విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని చెబుతూ నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వన్ని నిలదీస్తు, విద్యార్థులకు మద్దతు తెలుపుతామని మహేష్ తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి



**ప్రజాపక్షం/వేములవాడ :** విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని, ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు.ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ వరకు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించక పోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు.అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితికి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఆరు వందల నుండి ఎనమిది వందల మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి, వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణారి, సిరం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, కీసర యశ్వంత్, మైలారం శ్రీనివాస్, నామాల శేఖర్,తడక రాజు, ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవక్త జన్మదినోత్సవం పురస్కరించుకొని పేదలకు అన్నదానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ప్రవక్త మహ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినోత్సవ కార్యక్రమాల భాగంగా జమాత్‌ఎఇస్లామీ హింద్ పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రోగులు మరియు వారి బంధువుల కోసం ఉచిత భోజన పంపిణీ కార్యక్రమం నిర్వహించబడిందనీ జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, పట్టణ అధ్యక్షులు ఎంఎ మోహీద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవక్త మహ్మద్ (స.అ) అందరికీ – మానవ జీవితం కోసం సంపూర్ణ ఆదర్శం అనే పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు, జమాత్ వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా పాల్గొని భోజనం పంపిణీ చేశారనీ, ఇది ప్రవక్త మహ్మద్ (స.అ) బోధనలకు ప్రతిబింబం ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, రోగులను చూసుకోవడం, మానవతకు కరుణ చూపడం,ఇతరులకు ఎక్కువ ఉపయోగం చేసే వారే ఉత్తములు అలాగే 'తన పొరుగు వాడు ఆకలితో ఉండగా, తాను తిండి తిని పొట్ట నింపుకునే వాడెవడో అతను నిజమైన విశ్వాసి కాదు.' ఈ బోధనల పట్ల నిబద్ధతతోనే జమాత్ ఈరోజు ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించింది అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ కు జమాత్‌ఎఇస్లామీ హింద్ పెద్దపల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం ఎ మోయిాద్,సయ్యద్ మతీనుద్దిన్, అరీఫుద్దిన్, జమీరుద్దిన్, మహ్మాద్ హుస్సైన్, మహ్మద్ జమీర్, సయ్యద్ ముజాఫరుద్దిన్, నౌషీద్ అలీ, సయ్యద్ హాషీర్, ముసాబ్ అబ్రార్, మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## రెడ్డి సేవాసంక్షేమ సంఘం అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని రెడ్డి సేవాసంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలు ఆదివారం నిర్వహించగా అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి ఎన్నికయ్యారు.ముంథని పట్టణంలోని రెడ్డి సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు.గౌరవ అధ్యక్షులుగా మండల సత్యనారాయణ రెడ్డి,అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా కర్క కొండారెడ్డి,ప్రధాన కార్యదర్శి గా ఎలుక సత్యనారాయణ రెడ్డి, సహయ కార్యదర్శిగా ముసిపట్ల రమణారెడ్డి,మూల శేఖర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా లంబు ప్రభాకర్ రెడ్డి,అల్ల రమణా రెడ్డి,గంట్ల పురేందర్ రెడ్డి మారం సత్యనారాయణ రెడ్డి, రిక్కల కిషన్ రెడ్డి,మాసిరెడ్డి రాజి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా చందుపట్ల సుధాకర్ రెడ్డి వ్యవహరించారు. సహయములుగా చెల్లంకొండ గిరిధర్ రెడ్డి, గట్ల భరత్ రెడ్డి వ్యవహరించారు.ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం బలోపేతానికి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు సహకారంతో మీ అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## భూపాలపల్లి జిల్లా మాదిగ శక్తి అధ్యక్షుడిగా పులిగంటి మల్లేష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం చిన్న తూండ్ల గ్రామానికి చెందిన పులిగంటి మల్లేష్ ను మాదిగ శక్తి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని మల్లేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ మాదిగలు ఆర్థిక,రాజకీయ, సామాజిక,విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడానికి మాదిగ శక్తి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మన్యవార్ కాన్షీరాంల ఆశయాల సాధనకు మాదిగ శక్తి నిరంతరం కృషి చేయాలని మల్లేష్ కు సూచించారు.తనపై నమ్మకంతో నియామకం చేసిన సురేందర్ సన్నీ కి,తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి రవికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**అనారోగ్యంతో మృతి చెందిన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. పెద్దపల్లి మండలం చందపల్లి గ్రామానికి చెందిన జాపతి రాజేందర్ ఇటీవలే అనారోగ్యాం తో మృతి చెందగా, రాజేందర్ తో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు తమకు తోచిన సహాయాన్ని అందించారు. ఆదివారం రాజేందర్ తల్లిదండ్రులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మిత్రబృందం సేకరించిన 20వేల రూపాయలను రాజేందర్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ ,స్నేహితులు ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా ఇటీవల నియమితులైన ఎస్ ఎస్ అన్వర్ ను మండల కేంద్రానికి చెందిన మైనార్టీ యువ నాయకుడు మెహరాజ్ అహ్మద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అలాగే ఇటీవల మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన దాసరి గట్టయ్య,అబ్దుల్ రఫీక్ లను శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మొహ్మద్ జావీద్,హైమద్, ఇక్బాల్ తో పాటు పాల్గొన్నారు.

## పావని హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మల్యాల :** మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలో గ్రామపంచాయతి ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లబించింది. జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె చౌరస్తాలో గల శ్రీ పావని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా.పెద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (యం.డి) ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో దాదాపు 240 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. తమ గ్రామానికి వచ్చి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డా. శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిరేణి మల్లేశం, అయిల్నేని ప్రభాకర్, రాజిరెడ్డి, ప్రభాకర్, వొల్లాల జలేందర్, నరేష్, శ్రావణ్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాల గోడ ప్రతిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సంస్కార భారతి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సాంస్కార భారతి సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్ గంట్యాల ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతిక అయినటువంటి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా ప్రపంచవ్యాప్తంగా మహిళలందరు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే ఈ బతుకమ్మ పండుగను కార్యకర్తలు అందరు ముందుగా ఉండి ఘనంగా జరుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కారం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమయ్య, ఉపాధ్యక్షులు కట్ట విజయ్‌కుమార్ సుచరిత వేముల చంద్రశేఖర్, గొల్లపల్లి శ్రీరాములు గౌడ్, అశోక్, అయిత అనిత, వనిత, పాల్గొన్నారు

# ఫోటో ఎక్స్పో పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఫోటో వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఈనెల 19,20,21 తేదీల్లో హైదరాబాద్ లోని నార్సింగిలో జరగబోయే ఫోటో ఎక్స్పో పోస్టర్లను సిర్పూర్ ఎంఎల్ఏ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎక్స్పో ద్వారా కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పరికరాలపై ఫోటోగ్రాఫర్స్ అవగాహన పెంచుకోవచ్చని, ఫోటోగ్రఫి రంగానికి మరింత ప్రాధాన్యత లభించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఫోటో వీడియో అసోసియేషన్ కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు సమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి సతీష్, కోశాధికారి రాచర్ల వినయ్, కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు అనుముల్ల రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుందారపు రాజు, కోశాధికారి నారాయణ,జిల్లా, మండల సభ్యులు, పాల్గొన్నారు.



# అండర్ 14 బాల్ బాడ్మింటన్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు విజయం

**ప్రజాపక్షం / రెబ్బెన :** తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల్ బాడ్మింటన్ పోటీల ఫైనల్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ బాలుర జట్టు నల్గొండపై 3525, 3530 తేడాతో గెలిచింది అని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతి తెలిపారు. జనగామ జిల్లా కూనూరు గ్రామంలో ఈనెల 13, 14 తేదీల్లో జరిగిన పోటీలలో ఆదివారం ఫైనల్ మ్యాచ్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు అద్భుత ప్రదర్శన చూపి గెలుపును స్వంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, ఒలింపిక్ వర్కింగ్ అధ్యక్షులు ఆర్. నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ రెడ్డి, షార్ప్ స్టార్ బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు వి. మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎమ్. వెంకటేశ్వర్లు, కోశాధికారి యు. శంకర్, జాయింట్ సెక్రటరీ ఎల్. హరిలాల్, పిఇటి. భాస్కర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఆర్‌వి. రామకృష్ణ, జి. మల్లేష్, కె. మల్లేష్ రెడ్డి, సతీష్, లింగారెడ్డి, పి. సదా నంధం, పి. సాంబయ్య, జి. శ్రీధ ర్, వి. సతీష్, చిన్ని తౌఫిక్ అహ్మద్ పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో సీనియర్ క్రీడాకారులు కె. నరేష్, దిలీప్, గోపాల్, శ్రీకాంత్ కూడా జట్టును ప్రోత్సహించి, ఫలితానికి ప్రధాన కారణంగా నిలిచారని వెల్లడించారు.



# విద్యుత్ షాక్‌తో కూలీ మృతి



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి యాపల్ ఏరియా సమీపంలో సుకులాల్ యాదవ్ (31) అనే కూలీ విద్యుత్ షాక్‌కు గురై మరణించారు అని పట్టణ అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సుకులాల్ యాదవ్, గత నాలుగు సంవత్సరాలుగా మందమర్రిలో మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం పనికి వెళ్ళడానికి సిద్ధమవుతూ భోజనం చేస్తున్న సమయంలో అన్నం వేడిగా ఉండటంతో దానిని చల్లార్చడానికి కూలర్ ఆన్ చేయడానికి ప్రయత్నించారు. కూలర్ స్విచ్ ఆన్ చేయగానే విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సమీప ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించారు. అయితే, అతని సోదరుడు ముందుగానే 108 అంబులెన్స్‌కు కాల్ చేసి సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది ఘ టన స్థలానికి చేరుకొని సిపిఆర్ చేసినప్పటికీ, సుకులాల్ యాదవ్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోందని అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** హైదరాబాదులో ఈనెల 19, 20, 21 తేదీలలో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ను మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ సురేఖ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమంలో స్థానిక ఫోటో గ్రాఫర్లు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పాసు రామన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, పట్టణ అధ్యక్షులు ఆసంపల్లి రాజబాబు, గౌరవ అధ్యక్షులు లక్ష్మీ మల్లికార్జున్, కుటుంబ భరోసా ఇంచార్జ్ నూనె సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్, పట్టణ కార్యదర్శి రామిరెడ్డి సతీష్ పాల్గొన్నారు.

# రైతులను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం



**ప్రజాపక్షం/పిట్లం:** రైతులను ఏకతాటిపైకి తీసుకురావడమే తమ లక్ష్యం అని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం భారతీయ కిసాన్‌సంఘ్ జెండా ఆవిష్కరణ విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కొరకు సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి ఎర్ర శంకర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబిర్ ఆనంద్‌రావు, పిట్లం మండల అధ్యక్షుడు సీతారాంపల్లి రాంరెడ్డి, పిట్లం పట్టణ అధ్యక్షుడు గొల్ల అంజయ్య, సెక్రెటరి పరమేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

# కరెంట్ షార్ట్‌సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కరెంట్ షార్ట్‌సర్క్యూట్‌తో రెండు నివాస గృహాలు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ పరిస్థితి ఆదివారం నెలకొంది. వివరాల ప్రకారం,.. ధర్పల్లి మండల కేంద్రంలో గోసంగి కాలనీలో నివాసముంటున్న సల్ల సతీష్, తూరుపాటి సాయమ్మల ఇల్లు దగ్ధమయ్యాయి. ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను ఓదార్చారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం పప్పులు, నూనెలు ఇతర సామాగ్రి బ్లాంకెట్స్, టవల్స్ అందజేసి మాట్లాడారు.

# బాల్య వివాహాలు చేయడం నేరం

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** యుక్త వయసులో బాల్యం చాలా విలువైందని బాల్య వివాహాలు చేసి దాన్ని చిదిమేదయం నేరమని ఫాతిమా చర్చి ఫాదర్లు లిజో, జ్యోషిలు అన్నారు. ఆదివారం ష్యూర్ ఎన్‌జిఒ ఆధ్వర్యంలో బాల్య వివాహాల విముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బాల్యం ఎంతో వెలువైందని, ఈ సమయంలోనే బాలలకు ఎన్నో కలలు, ఆశయాలు ఉంటాయన్నారు. అవి నెరవేర్చుకోవడానికి వారు నిత్యం కృషిచేస్తూ ఉంటారని అలాంటి వయసులో బాల్య వివాహాలు చేయడం వల్ల వారి ఆశలపై ప్రభావం చూపుతుందని అన్నారు. బాల్య వివాహాలు జరిపించిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని అన్నారు. అనంతరం షూర్ ఎన్జీవో రూపొందించిన బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి విచారణ గురువు వికార్, ఫాదర్లు మిథున్, డిస్టర్, ప్లవరి చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్, సూపర్‌వైజర్ జాన్సిరాణి, ష్యూర్ జిల్లా సమన్వయ కర్త బండి సంతోష్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రభు దేవాజి, సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# జీఎస్టీ రద్దు ఎఐఐఈఎ పోరాట ఫలితమే : కా డిఎస్.రఘు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పోరాట ఫలితమే అని ఆ సంఘం సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కా|| డిఎస్.రఘు అన్నారు. ఎఐఐఈఎ నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఎల్ఐసీ శాఖల సాధారణ సర్వసభ్య సమావేశం ఆదివారం జిల్లా శాఖ కార్యాలయంలో జరగగా ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపీలు, ఎమ్మెల్యేలను కలిసి బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీమా, బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు, రైతాంగ, పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీమా, బ్యాంకింగ్ రంగ ఉద్యోగుల, రైతాంగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రఘుతో పాటు డివిజన్ అధ్యక్షులు గుణశేఖర్, కోశాధికారి జావీద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల సంయుక్త కార్యదర్శులు రాజేష్, శ్రావణ్, శివ, నాయకులు నవీన్ దాస్, అనిల్, మూడు బ్రాంచీల అధ్యక్షులు స్మార్ట్, మురలి, రాకేష్, సురేష్, మారుతి, నర్సయ్య పాల్గొన్నారు.




# యువకుడిపై దాడి ఐదుగురు అరెస్టు




**ప్రజాపక్షం / తాండూర్ :** తాండూరుకు చెందిన సృజన్ గౌడ్ అనే యువకుడిపై దాడి చేసిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ డి. కిరణ్ కుమార్ తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 5న ఐబి కేంద్రంలో సృజన్ గౌడ్‌పై ఆరుగురు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు ఆయన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ జరిపిన పోలీసులు సుభద్ర కాలనీకి చెందిన అనిల్, సాయి, రాజు, నరేష్, హరి అనే ఐదుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న నిఖిల్ అనే నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ యువకులపై రౌడీ షీట్లు తెరుస్తామని ఎస్ఐ తెలిపారు.

# యూరియా కోసం రైతుల ఇబ్బందులెన్నో..

**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలిసిందే. కాగా యూరియా సరఫరా కోసం పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు సైతం నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా ఆదివారం నెక్కొండ మండల కేంద్రానికి జిల్లా ఉన్నతాధికారులు పంపించిన అలాట్‌మెంట్ ప్రకారం రైతులకు యూరియా సరఫరా చేయకుండా డీలర్ సుమారు 80 నుంచి 100 బస్తాల యూరియా వరకు పక్కదారి పట్టించారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు నెక్కొండ మండలానికి పంపించే యూరియా అలాట్‌మెంట్ ప్రకారం టోకెన్లు



ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. జిల్లా అధికారులు పంపించిన అలాట్‌మెంట్ కాపీ సైతం అన్ని గ్రామాల వాట్సప్ గ్రూపుల్లో సంబంధిత ఏఈఓలు సమాచారం అందించాలని, పంపిణీ చేసే డీలర్ షాపు ముందు జిరాక్స్ కాపీ అంటించాలని పలు వర్గాల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా 100 బస్తాలు వస్తే 200 టోకెన్లు జారీ చేస్తున్న సంబంధిత సిబ్బంది దీంతో కొనుగోలు కేంద్రాలు, సహకార సంఘాల వద్ద సిబ్బందిపై రైతులు తీవ్రమైన ఆందోళన చేస్తున్నారు. టోకెన్లు మాకు ఉన్నాయి. యూరియా బస్తాలు ఎందుకు ఇవ్వరు మీరు అమ్ముకున్నారా అంటూ నానా బూతులు తిడుతున్నారని సిబ్బంది వాపోతు వారి ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని గుర్తూరు, అమ్మాపురం గ్రామాల్లోని అమర వీరుల స్తూపాలకు పుష్పాంజలి ఘటించి సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ సంయు



క్తంగా మాట్లాడుతూ భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరిని ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యంతో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైనదని అన్నారు. నాటి పోరాటం వల్ల పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. కమ్యూనిస్టులు చేసిన త్యాగాలను యువతకు తెలియజేయాలని కోరా రు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం తొర్రూరు మండల నాయకులు డొనక దర్గయ్య, మార్క సాంబయ్య, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, కొత్త వెంకట్‌రెడ్డి, కొమ్మనబోయిన యాకయ్య, పున్నం సారయ్య, దొమ్మటి సోమయ్య, ఎండి.మైపాషా, మార్క సుధాకర్, యాసారపు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నికలు

**ప్రజాపక్షం / వేలేరు :** బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి త్వరలోనే రాజీనామ చేయబోతున్నాడని మాజీఎంఎల్‌ఎ డా,టి రాజయ్య అన్నారు.ఆదివారం వేలేరు మండలంలోని వివిధగ్రామాలలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇంటింటికి సంక్షేపథకాలపై పాదయాత్ర చేశాడు అనంతరం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండలంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు ఆద్వర్యంలో ఏర్పటు చేసిన సమవేశంలో మాట్లాడారు. వివిధ కోర్టు తీర్పుతోనైనా పార్టీ ఫిరాయింపులతో ఉపన్నికలు రాబోతున్నాయని, రాబోయే ఎన్నికలలో కడియం శ్రీహరి చిత్తుచిత్తుగా ఓడగొట్టడానికి నియోజకవర్గప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. వేలేరు మండల బిఆర్ఎస్ నాయకులున్నారు.

## కబడ్డీ పోటీలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:**హనుమకొండ భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గాంధీనగర్ గ్రామంలో ఆదివారం 25వ జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ జోన్ల నుంచి పెద్ద సంఖ్యలో కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. హనుమకొండ జోన్ బాలుర జట్టు, వేలేరు ధర్మసాగర్ బాలికల జట్టు మొదటి స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లోఎంపికైనక్రీడాకారులు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, భీమదేవరపల్లి జోన్ ఛైర్మన్ మాచర్ల కుమారస్వామి, టోర్నమెంట్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి కుమారస్వామి, జోన్ సెక్రటరీ పచ్చునూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 2 నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2వ తేదీన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల అధ్యక్షుడిగా గంద్రకోట కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఉదయం ములుగు బొడ్రాయి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ



సభ్యుల ఎన్నిక జరిగింది. గత 24 సంవత్సరాలుగా ములుగు జిల్లా కేంద్రంలో విజయదశమి పర్వదినం సందర్భంగానిర్వహిస్తున్న రావణాసురవధ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తామని నూనత కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కమిటీకి ఉపాధ్యక్షులుగా రాసమల్ల శివాజీ, ఓడ రాజు గౌడ్, గాధం దేవేందర్, అబ్బు నరేందర్ రెడ్డి, మారబోయిన సంపత్, అనుముల సురేష్, గుండెబోయిన రమేష్, ఎల్కతుర్తి శ్రీహరిలు ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా గందె రాజు, కార్యదర్శులుగా లకావత్ రాజు కుమార్, జరుపుల పవన్, నూనె శ్రీనాథ్, సహాయ కార్యదర్శిగా రాయంచు నాగరాజు, బైకానీ రాజశేఖర్, కుక్కల నాగరాజు, ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా పాద్య కుమార్, కోశాధికారిగా మాదరి జనార్ధన్, సహ కోశాధికారిగా పాద్య చంటి, కార్యవర్గ సభ్యులుగా మేడుదుల మమన్, భూమా నరేష్, బోనాల శ్రీనాథ్, లావుడియా రమేష్, శీలమంతుల నరసింహచారి, కోడిపాక మహేందర్, తమ్మిశెట్ట అరుణ్, దేవనూరి జయప్రకాష్, మీడియా ఇన్‌చార్జిగా గుగ్గిళ్ల సృజన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా హిందూ సంస్కృతి, సాంప్రదాయాల మేలవింపుతో ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా ఔత్సాహికులు కమిటీని సంప్రదించాలని గంద్రకోట కుమార్ ఆ ప్రకటనలో కోరారు.

## హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు

### ఎసిపి చొరవతో యువతికి అంత్యక్రియలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన ఓయువతి శుక్రవారం పీచర గ్రామ శివారులోచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన విషయం విధితమే.మృతురాలును కన్న తండ్రే ఉరిపెట్టి చంపాడని మృతురాలు తల్లి, బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు,గ్రామస్తుల వివరాల ప్రకారం కన్న తండ్రే కాలయముడయ్యాడని తెలిపారు. మృతురాలు తండ్రికి ఇద్దరు భార్యలు. కాగా మొదటి భార్యకు ఒక కుమారుడు ఉన్నాడు. గతంలో కుమారునిపై కూడా హత్యా యత్నానికి ఒడిగడితే కుమారుడు ఇంటినుండి వెళ్లి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఒక కుమార్తె ఇంటి వద్ద తన నానమ్మ వద్ద ఉంటుంది. కుమార్తెను ఆస్తికోసం గతకొంతకాలంగా వేధించడంతోనే యువతి మానసికంగా కలతతో మృతి చెందింది. శనివారం మృతురాలు సోదరుని పేరిట ఆస్తి మార్పిడి చేసేవరకు అంత్యక్రియలు చేయకూడదని అడ్డుకున్నారు.ఆదివారం కాజిపేట ఎసిపి ప్రశాంత్‌రెడ్డి,



ధర్మసాగర్ సిఐ ప్రవీణ్‌కుమార్,మడికొండ సిఐ పి కిషన్ ప్రత్యేక చొరవతో మృతురాలు అంత్యక్రియలు చేయడం జరిగింది. ఎసిపి ప్రశాంత్‌రెడ్డి, సిఐలు ప్రవీణ్‌కుమార్, కిషన్,ఎసై సురేష్ మాట్లాడుతూ హత్యచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,మృతురాలు సోదరుని పేరిట ఆస్తిని బదలాయించేటట్టుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. యువతికి పోలీసుల సమక్షంలో అంత్యక్రియలు చేయడం జరిగింది.

## సైడు కాలువలు నిర్మించండి

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల కేంద్రంలోని వైఎస్సార్ సెంటర్ నుంచి సూర్య థియేటర్ వరకు సైడు కాలువలు లేనందున ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి, అధికార పార్టీ నాయకులు దీనిపై చొరవ తీసుకొని సైడు కాలువ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని బీసీ కాలనీ, సినిమా థియేటర్, వైఎస్ ఆర్ సెంటర్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## నియామకంపై కృతజ్ఞతలు

**ప్రజాపక్షం /సంగెం:** రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య జాతీయ మానవ హక్కుల కమిటీ మండల ప్రధానకార్యదర్శిగా రాజేందర్ నియమించడం జరిగినది. బోళ్ళబోయిన రాజేందర్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య సార్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రమేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉచ్చత శ్రీకాంత్, విసంపెల్లి నగేష్, నెహ్రూ నాయక్, గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేష్, పరకాల మండల అధ్యక్షులు రత్న ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన రాజు, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/జనగామటౌన్:**ఎవరైనా జనగామ పట్టణంలో, మండలంలోని గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ప్రజలు తమకు సమాచారం వెంటనే తెలియజేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాచారం గురించి అత్యవసర సందర్భాలలో 100కు డయల్ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పోలీస్ అధికారి, ప్రతి సెక్టార్‌కు ఒక ఎస్‌ఐ ర్యాంక్ అధికారిని కెటాయించడం జరుగుతుందన్నారు. కావున సమాచారం తమకు తెలియజేస్తే ఆ వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**ప్రజాపక్షం/గూడూరు;** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు రైతుల కుటుంబాలకు ఒక్కోక్కరికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించాలని బి ఆర్ ఎస్ మండల నాయకలు డిమాండ్ చేశారు.ఆదివారం గూడూరు మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకలు నూకల సురేందర్ అరే వీరన్న వాంకుడోత్ కటార్‌సింగ్ ఎండి రహీం పాష మాట్లాడుతూ గూడూరు మండలం దుబ్బగూడెం గ్రామనికి చెందిన ఇద్దరు రైతులు దారవత్ వీరన్న బానోత్ లాల్య యూరియా కోసమని ఉదయాన్నే బోద్దుగోండ రైతు వేదకకు వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు ఓక్కోక్కరి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి వారి కుటుంబాలను అన్ని విధాలుగా అదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ డిమాండ్ చేశారు.ఏజెన్సీ మండలం అయిన గూడూరు మండలంలో చాల మంది రైతులకు పట్టాలు లేవని లేని రైతులకు ఆధార్ కార్డుపై యూరియాను అందించాలని నాయకులు అన్నారు. హరీష్ ఎల్లయ్య విజయ్ వెంకన్నతదితరులు పాల్గోన్నారు.

## రాజ్యాధికార దిశగా సాగాలి

**ప్రజాపక్షం/జనగామ:** సేవాలాల్ సేన ఉద్యమం కేవలం సాంస్కృతిక పరిరక్షణకు పరిమితం కాదని, జాతిని రాజ్యాధికార దిశగా సాగాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆముగోత్ రాంబాబు నాయక్ అన్నారు. ఆదివారం సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఎస్ఎస్ఎన్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ సేన సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో పునర్నిర్మాణం చేయడం తమ ప్రధాన ధ్యేయమన్నారు. జాతీయ అధ్యక్షుడు చినబాబు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేనను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ జోగురాం నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేందర్, నాయకులు రాజు, రమేష్, ముడావత్ రాజు నాయక్, అనిత, బిక్షపతి, జుంలాల్ నాయక్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి



**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంఘమిత్ర వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మోరే రంజీత్ కుమార్ మహిళలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కానిపర్తి గ్రామంలో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉద్యోగిని యువజన పథకంలో 88 రకాల చిన్నచిన్న పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం 35 నుంచి 45 శాతం వ రకు సబ్సిడీని అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నాగరాజు, వివో అధ్యక్షురాలు అనిత, పద్మ, సంధ్యా, రేణుక, శ్రీలత, వరలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

## దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి పరిణిత



**ప్రజాపక్షం/పాపన్నపేట:** రాష్ట్రంలో బిజెపి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత సోమశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన అనంతరం మొట్ట మొదటిసారిగా ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకునిమొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమ సొంత గ్రామమైన కొత్తపల్లికి వచ్చాను. ఆమె రాకను పురస్కరించుకొని భారీ ఎ త్తున కార్యకర్తలు కొత్తపల్లి చేరుకొని ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా కరణం పరిణిత సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని సమస్తాగతంగా అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపీటీసీ ఎంపీపీ సర్పంచ్ స్థానాల్లో అత్యధికంగా గెలుచుకోవడమే లక్ష్యంగా తాము పని చేస్తామన్నారు. బిజెపి ఎవరికి భయపడదని ఆమె పేర్కొన్నారు. పహిల్గా దాడికి పాల్పడ్డ వారిని మోదీ అంతు చూసిన విషయాన్ని గుర్తు చేస్తూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత పై పెద్ద ఎత్తున సున్కాలు వేయడానికి గుర్తు చేశారు, అయినా మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రం ప్‌ను సైతం పట్టించుకోకుండా రష్యా వద్ద ఆయిల్ కొనుగోలు చేసిన విషయాన్ని ఆమె ప్రశంసించారు, ఏది ఏమైనా భారత్ ఎవరికి లొంగబోదని మోడీ ప్రపంచానికి చాలు చెప్పారని ఆమె పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఎదుటివారిని తిట్టగానే లీడర్గా అయినట్లు కొంతమంది విహరిస్తుంటారని, అలా కాకుండా సమ సమాజ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే లీడర్ గా గుర్తింపు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కరణం సోమశేఖర రావు, బైండ్ల సత్యనారాయణ, సంతోష్ చారి, కర ణం సాయినాథ్ రావు, గోల్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీఎమ్మెల్యే డా,రాజయ్య దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం / వేలేరు :** బిఆర్ఎస్ పార్టీ మాజీఎమ్మెల్యే డా,టి రాజయ్య దిష్టిబొమ్మను ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వేలేరు మండలకాంగ్రేస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు ఈసందర్భం గా బిల్ల యాగదిరి,కత్తి సంపత్, సద్దాంహుస్సేన్ లక్ష్మ ణ్‌నాయక్ తదితరులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డా,టి రాజయ్య ఎమ్మెల్యేకడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని రాజయ్య,ఒకమాజీ ప్రజాప్రథినిధి ఎమ్మెల్యే,మాజీఉపముఖ్యమంత్రి లాంటి బాధ్యతాయుతమైన పదవులు స్వీకరించి ఇలాంటి నీచమైన దిగజారుడు రాజకీయాలు చేయడం సరైందికాదని అన్నారు ఇకనైనా ఇలాంటి చౌకబారు రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.కార్యక్రమంలో కాగ్రెస్‌పార్టీ నాయకులు కత్తి సంపత్,బిల్ల యాదగిరి,లక్ష్మ ణ్‌నాయక్,సంపత్,గంగుల రఘధీర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,రాజేందర్,శ్రీనివాస్,కేదారి,సలీమాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మొగలగాని చినరాములు ఆశయాలను కొనసాగిస్తాం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కామ్రేడ్ మొగలగాని చిన రాములు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డిఅన్నారు. ఆదివారం మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ మొగులగాని చినరాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సిపిఎం మండల, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో స్మారక స్థూపాన్ని నిర్మించగా వారు చినరాములు స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎంజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు గ్రామ పార్టీ కార్యదర్శి అజయ్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ చిన రాములు ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాటంలో నేలకొరిగిన అమరవీరుల బహిరంగ సభకు సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ బేబీ హాజరవుతున్నారని కావున సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అహల్య, నాయకులు రమేష్, షబానా, యాకయ్య, సుధాకర్, గంగరాజు, రజిత, పెద రాములు, శంషోద్దీన్, నరేష్, నాగయ్య, లక్ష్మి , నాగరాజు, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యపై కాంగ్రెస్ శేణుల ఆగ్రహం

## ఘాటుగా విమర్శించిన మండలాధ్యక్షుడు శిరీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శనివారం జనగామలో విలేఖరుల సమావేశంలో మాట్లాడిన తీరును ఆయనపై వాడిన పదజాలాన్ని నిరసిస్తూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున డాక్టర్ తాటికొండ రాజయ్య శవ యాత్రచేసి గాంధీ సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, బెలిదే వెంకన్న మాట్లాడుతూ.. కడియం శ్రీహరి గురించి మాట్లాడే అర్హత డాక్టర్ తాటికొండ రాజయ్యకు లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న నాయకుడని కాని నీవు ఆయన పైన చేస్తున్న విమర్శలు పదజాలాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. 15 ఏళ్లు నియోజకవర్గంలో వరద పెట్టింది ఏమీ నీవు లేదని రాసలీల రాజయ్య అని మీకు పేరు ఉందని నువ్వు ఒక బ్రోకర్‌వి అని, తాగుబోతు, లంచగొండివి. కడియం శ్రీహరి కాళ్లు పట్టుకొని గెలిచిన నీచుడివి ఇలాంటి నీవు కడియం శ్రీహరి నీతిగా పనులు చేస్తూ ఉంటే రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన కడియం శ్రీహరి పైన అవాకులు చెవాకులు నీతి మాలిన మాటలు మాట్లాడటం సిగ్గు లేదా నీకు అంటూ డాక్టర్ రాజయ్యపైన తీవ్రంగా విమర్శించారు. ఇకపైన కడియం శ్రీహరిపై, నాయకులపై, కార్యకర్తలపై ఎలాంటి మాటలు మాట్లాడిన గ్రామాలకు రానివ్వమని, తరిమికొడుతామన్నారు. అనంతరం డాక్టర్ రాజయ్య శవయాత్ర నిర్వహించి గాంధీ విగ్రహ వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పోలీసులు వారిని అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల పేరెంట్స్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/కాటారం;** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల పేరెంట్స్ కమిటీని పాఠశాల ప్రిన్సిపల్ జి వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యకులుగా వేల్పుల నాగరాణి చంద్రమౌళి,సలహాదారుగా ఆకుదారి రాజేశ్వరి రాజేశం, కమిటీ అధ్యక్షలుగా అల్లాడి లక్ష్మి రాజయ్య,ప్రధాన కార్యదర్శి అడ్డూరి సౌందర్య రవి,ఉపాధ్యక్షురాలు పురుశోత్తం శోభ స్వామి,కోశాధికారి గుంటి మల్లేశ్వరి శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీ తోగరి త్రివేణి రాజస్వామి,ఆర్గనైజింగ్ సెక్రెటరి శైలజ చరణ్ దాస్,కార్యవర్గ సభ్యులు ఆరుమూల కల్పన రాజు,మండల కల్పన లక్ష్మ ణ్,ఉమా రాజబాపు,మహేశ్వరి దుర్గయ్య,జయప్రద దేవదాస్ ,అరుణ శ్రీనివాస్,భవానిసతీష్,రజిత గణేష్,స్వప్న శంకర్‌లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నా ఎన్నికకు సహాకరించిన పాఠశాలల పేరెంట్స్‌కు పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను కమిటీ సభ్యులతో ప్రతీ విషయాన్ని చర్చించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుతల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 10321 కేసులు పరిష్కారం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 10321 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 83 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 1079, ఈ పెట్టి కేసులు 6012, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు3003, సైబర్ కేసులు 227 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 83,48,202 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గని ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



**ప్రజాపక్షం/భూపాల పల్లి;** జయశంకర్ జిల్లా భూపాలపల్లి 6 ఇంక్లైన్ గని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కార్మికుడు మొండయ్యను ఆదివారం హైదరాబాద్‌లోని ఒమేగా ఆసుపత్రిలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్మికుడు మొండయ్యకు మెరుగైన చికిత్స అందించాలని సిగరేణి జనరల్ మేనేజర్,కోఆర్డినేటర్ శ్రీనివాస్,డాక్టర్ బాల కోటయ్యను కోరారు.అనంతరం మొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# బాధితుడికి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పరామర్శ



**ప్రజాపక్షం/భూపాలపల్లి;** జయశంకర్ జిల్లా కాటారం మండలం వల్లెం కుంట గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నా యకుడు బొమ్మచిన్న బాలయ్యను ఆదివారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి పరామర్శించారు.ఇటీవల మోకాళ్ల నొప్పితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మోకాళ్ల మా ర్పిడి ఆపరేషన్ చేసుకున్న విషయం తెలుసుకున్న ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి కొండాపూర్‌లోని ఆయన నివాసంలో పరామర్శించి ధైర్యాన్ని చేప్పారు.ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.